# మద్రాసు క్రైస్తవ కళాశాల

(స్వయం ప్రతిపత్తి)

తెలుగుశాఖ (స్థాపితం - 1887)

తాంబరం, చెన్నై - 600 059, తమిళనాడు.

**Madras Christian College**

**Department of Telugu**

## భావవీణ ప్రత్యేక సంచిక

**Journal of Telugu Literary, Culture & Language Studies**

Vol. 16 - Issue. 01 - Spl. Edition - September 2019 - ISSN No. : 2456-4702


## జాతీయ సదస్సు - 2019




# తెలుగులో గిరిజన సంస్కృతి - సాహిత్యం


సదస్సు సంచాలకులు :

డా॥ శ్రీపురం యజ్ఞ శేఖర్

శాఖాధ్యక్షులు, తెలుగు విభాగం,

మద్రాసు క్రైస్తవ కళాశాల, తాంబరం, చెన్నై - 600 059.

# మద్రాసు క్రైస్తవ కళాశాల

తెలుగుశాఖ (స్థాపితం : 1887)

తాంబరం, చెన్నై - 600 059, తమిళనాడు.


జాతీయ సదస్సు - 2019

# తెలుగులో గిరిజన సంస్కృతి - సాహిత్యం


నిర్వహణ :

తెలుగు విభాగం

**మద్రాసు క్రైస్తవ కళాశాల**

తాంబరం, చెన్నై - 600 059, తమిళనాడు.

# తెలుగులో గిరిజన సంస్కృతి - సాహిత్యం

## "Tribal Culture & Literature in Telugu"

## జాతీయ సదస్సు

భావవీణ ప్రత్యేక సంచిక

**ISSN No. : 2456-4702**

**RNI No. APTEL/2003/12253**

**UGC Approved Journal No. 42500**

| | | |
|---|---|---|
| ప్రథమ ముద్రణ | : | **25 సెప్టెంబర్ 2019** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | రూ. **300/-** (మూడు వందల రూపాయలు) |
| కాపీలకు | : | డా॥. శ్రీపురం యజ్ఞ శేఖర్,<br>సదస్సు సంచాలకులు, తెలుగు శాఖాధ్యక్షులు,<br>మద్రాసు క్రైస్తవ కళాశాల, తాంబరం, చెన్నై. |
| గమనిక | : | ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం. |
| ఎడిటోరియల్ చిరునామా | : | డి. నెం. **18**, మద్రాసు క్రైస్తవ కళాశాల క్వార్టర్స్,<br>తాంబరం, చెన్నై, తమిళనాడు. |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | తెనాలి ప్రకాష్<br>జి.యల్.ఎస్. గ్రాఫిక్స్, గుంటూరు. సెల్ : 9494 660 509. |

# CONTENTS


| | | |
|---|---|---|
| 1. గోండుల సంస్కృతి - శాస్త్రీయాంశాలు | - ఆచార్య జి. బాలసుబ్రమణ్యం | 1 |
| 2. తెలుగునాట గిరిజనుల స్థానం - ప్రస్థానం | - డా॥. పి.శివరామకృష్ణ | 7 |
| 3. తెలుగులో గిరిజన విజ్ఞాన పరిశోధనలు - తీరుతెన్నులు | - డా॥. తరపట్ల సత్యనారాయణ | 16 |
| 4. గోర్ సమాజాల సంస్కృతి - సామాజిక వ్యవస్థా నిర్మాణం | - డా. శ్రీపురం యజ్ఞ శేఖర్ | 20 |
| 5. గోండుల - గుసాడీ నృత్యం (దండారియా ఉత్సవం) | - డా॥ బూసి వెంకటస్వామి | 25 |
| 6. మెకంజి కైఫియత్తులు - గిరిజన జీవనం | - డా॥ పాలెం రమాదేవి | 29 |
| 7. శ్రీకాళహస్తిమాహాత్మ్యం - గిరిజనుల సాంస్కృతిక జీవనం | - యం. దీనదయాళం | 33 |
| 8. గిరిజనుల విలక్షణత-సాంఘిక జీవనం-సమస్యలు-పరిష్కార మార్గాలు | - డా. బత్తుల అశోక్ కుమార్ | 37 |
| 9. ఫణికుమార్ "గోదావరి గాథలు"-గిరిజనుల యదార్థ జీవిత చిత్రాలు | - డా॥. పి.భగ్గు నాయక్ | 43 |
| 10. గిరిజనుల జీవితాన్ని చిత్రించిన తెలుగు కథలు | - డా॥ టి. చక్రధర స్వామి, | 48 |
| 11. శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం - కన్నప్ప పాత్ర చిత్రణ | - డా॥ జి. రవికుమార్ | 52 |
| 12. ఎరుకల కొరవ, కొరిచ (కొరమ) భాషలపై జరిగిన కృషి - ఒక సమీక్ష | - డా. గుజ్జల శ్రీరాములు | 58 |
| 13. ఏకాగ్రత, శిల్పచతురత, గురుదక్షిణలకు ఆదర్శం-ఏకలవ్యుడు | - డా॥ గుండ్లూరు వెంకట రమణ | 70 |
| 14. పురాణ స్త్రీలతో గిరిజనుల తాదాత్మ్యం | - డాక్టర్ గుంటుపల్లి గౌరి | 66 |
| 15. ఆంధ్రదేశంలో గిరిజన వైద్య విజ్ఞానం - స్థూల విశ్లేషణ | - డా॥. కె. సురేశ్ కుమార్ | 71 |
| 16. గిరిజన బంజారాలు - చైతన్య స్రవంతి గేయాలు | - డా॥ ఆర్. కుసుమ కుమారి | 74 |
| 17. గిరిజనుల విద్య - చిన వీరభద్రుడు గారి అవగాహన - కృషి | - డా॥. వై.వి.సిహెచ్.లీలా పద్మజ | 78 |
| 18. తెలుగు సృజన మాసపత్రిక - రాగో నవల గిరిజన స్త్రీ సామాజిక జీవితం | - డా॥. లింగాల మంగమ్మ | 83 |
| 19. గిరిజన పండుగలు - విశ్లేషణ | - డా. ఒభిన్ని శ్రీహరి | 8[illegible] |
| 20. ఎరుకల సంస్కృతి | - డా॥. పోచంరెడ్డి రాజేశ్వరి | 93 |
| 21. నల్లపూసలు కథానిక - గిరిజన జీవనం | - డా॥. జి. పార్వతి | 98 |
| 22. కొండ కావ్యం'గుమ్మ' - గిరిజన జీవన చిత్రణ | - డా॥. పులపర్తి శ్రీనివాసరావు | 101 |
| 23. తెలంగాణ కథా సాహిత్యం - గిరిజనుల ఆచార వ్యవహారాలు | - డా॥. నూనవత్ రాంబాబు | 106 |
| 24. కర్నూలు జిల్లా గిరిజనుల బాంధవ్య గేయాలు - పరిశీలన | - డా॥. కె. వెంకటరమణ | 113 |
| 25. లంబాడీలు - వివాహ ఆచారాలు | - డా. వై. విజయానంద రాజు | 117 |
| 26. "బంజారా స్త్రీలు - ఆభరణాలు" | - దేవరపు ఈశ్వరరావు | 121 |

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC Approved Journal No. 42500

# ఆంధ్రదేశంలో గిరిజిన వైద్య విజ్ఞానం – స్థూల విశ్లేషణ

- డా॥. కె. సురేశ్ కుమార్, ఆంధ్రోపన్యాసకులు, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు.

భాష జంతు ప్రపంచం నుండి మనిషిని వేరు చేసింది. బ్రతుకు పోరాటంలో మనిషికి ఎదురయ్యే ఎన్నో అనుభవాలు, మనిషి సుఖంగా ఉండటానికి తోడ్పడుతున్నాయి. మానవాళి చరిత్ర అడవుల నుండే మొదలై, అడవులను సరిచేసుకుని, అడవులను దాటుకుని నదీతీరాలకు, సముద్రతీరాలకు, కొండలు, లోయలకు, మైదాన ప్రాంతాలకు సాగింది. ఈ క్రమంలో మనిషి రక్షణ, కూడు, గూడు, గుడ్డ, సంతతిని పెంపొందించుకోవడం, మనుగడ కొనసాగించుకోవడం అనేవి నిరంతరం ఎంతో జాగ్రత్తగా ఉండటం వల్లనే సాధ్యమయ్యింది. కలిసి కట్టుగా ఉండటం వల్లనే కుదిరింది. అలాగే తమ అనుభవాలను తమ వారసులకు అందించటం అనేది కొనసాగుతూ ఉండటం వలన కూడా దీని సారాంశం ప్రత్యక్ష అనుభవం వల్లనే జ్ఞానం వస్తుంది. అయితే ఈ జ్ఞానం ఒక్కోసారి దోపిడీకి గురౌతుంది. గిరిజనులు పలు విషయాల్లో సంపాదించిన జ్ఞానం లెక్కలేనన్నిసార్లు దోపిడీకి గురైయ్యింది. దీని గురించి ముందు చూద్దాం. ఇక ప్రస్తుతానికి వస్తే కాలక్రమంలో మనుషులు పలు జాతులుగా, పలు తావుల స్థిరపడ్డారు. కారణాలు ఏవైనా నేడు అడవులలో నివశించేవారిని గిరిజనులు అంటున్నారు.

ఆఫ్రికా తర్వాత భారతదేశంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నారు. మొత్తం 457 తెగల/ఉపతెగల ప్రజలున్నారు. వీరు 100 భాషలు మాట్లాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్ర దేశంలో 35 తెగల/ఉపతెగల వారున్నారు. ఆ తెగలు ఆంధ్, ఎరుకల, కొండకమ్మర, కొండదొర, కొండరెడ్డి, కోలాము, కోయ, కోందు, కోటియా, ములియా లేదా కులియా, గదబ, గోండు, గౌడు, చెంచు, తోటీలు, నాయక్‌పోడ్, నాయక్, ప్రధాన్/పరదాన్, పొరజలు, బగతలు, బిల్లులు, మన్నేదొరలు, మాలీలు, మూకదొర/నూకదొర, యానాదులు, రెడ్డిదొర, వాల్మీకులు, సవరలు, సుగాలీలు/లంబాడాలు/బంజారాలు, కోదులు, జాతపు / సామాంత బెంధో, ఒరియా, రోన, కట్టునాయికన్, కొండకాపు మొ॥వి.

పూర్వం గిరిజనులు స్వతంత్ర గణరాజ్యాలు కలిగి ఉన్నట్లు చరిత్ర చెబుతుంది. గోండురాజ్యం, కోయ రాజ్యం, కొండరెడ్ల రాజ్యం, నల్లమల వైపు యానాదులు రాజ్యాలు చేసినట్లు తెలుస్తోంది. ఏమైనా నేడు పరిస్థితి వేరుగా ఉంది.

జీవన్మరణ పోరాటంలో ప్రతిదీ నేర్చుకోవల్సిన అవసరం వీరిది. అయినా గిరిజన తెగల జీవనాన్ని సామాజిక, ఆర్థిక, రాజకీయ, మత/సాంస్కృతిక విషయాల్లో గమనిస్తే పలు ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. ఇక్కడ ప్రధానమైనది వైద్య విజ్ఞానం కాబట్టి దాని గురించి మాత్రం చూద్దాం.

ప్రపంచవ్యాప్తంగా చూస్తే నేడు అనేక వైద్య విధానాలు కనిపిస్తాయి. బాగా ప్రచారంలో అల్లోపతి వైద్య విధానం కనిపిస్తుంది. దీని నాశ్రయించుకుని చదువులు, ఆసుపత్రులు, మందులు, శస్త్ర చికిత్సలు.... ఇలా బోలెడంత వ్యవహారం నడుస్తుంది. భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి ఆయుర్వేద వైద్యవిధానం ఉంది, ఆ తర్వాత పలు వైద్య పద్ధతులు పలు కారణాల వలన చేరాయి. యునాని, హెూమియా, ప్రకృతి చికిత్స మొ॥వి.

ప్రాచీన కాలం నుంచి నేటి వరకు కూడా అడవులనే నమ్ముకుని అక్కడే బతుకుతున్న గిరిజన జాతుల వైద్యం, గిరిజన వైద్యం బతుకు పోరాటంలో, అనుభవాల నేపథ్యం నుండి పుట్టుకొచ్చింది ఈ వైద్య విజ్ఞానం. అనుభవాన్ని మించిన జ్ఞానమేముంది ? ఎవరైనా వీరి నుంచి ఈ జ్ఞానాన్ని దొంగిలించ వలసిందే గాని వేరే ఎవరి దగ్గరి

నుంచో వీరు నేర్చుకునేది ఏమీ లేదు ఇది సత్యం. ఎందుకంటే ఆకులు, తీగలు, మూలికలు, వేర్లు, కాయలు, పండ్లు.... ఇలా సమస్తం మనిషికి దేనికి పనికొస్తాయో తెలుసుకోవటానికి వీరికి నాగరిక సమాజాల్లో లాగా ప్రయోగశాలలు లేవు... తమ మీద తామే ప్రయోగాలు చేసుకొని వాటి తత్వాన్ని గ్రహించి, దాని గురించి తర్వాత తరాలకు అందించారు. వాస్తవానికి ప్రాచీన కాలం నాటి ఋషులు వైద్య విజ్ఞానంలో ఎంతో జ్ఞానం సాధించారు. "వారంతా గ్రంథస్తం చేసిన దానికంటే, ఇంకా మిగిలిపోయి గిరిజనుల్లోనే ఉండిన విజ్ఞానం అనంతంగా ఉంది" అంటారు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, వృక్షశాస్త్రవేత్త కొప్పుల హేమాద్రి.

(గిరిజన వైద్య సర్వస్వం - కొప్పుల హేమాద్రి, పుట ఎ)

ప్రత్యక్ష జ్ఞానం కలిగిన వీరి దగ్గర నుంచే ఎవరైనా జ్ఞానాన్ని పొందాల్సిందే. బడుగు, వర్ధమాన దేశాల సంపదను విజ్ఞానాన్ని దోచుకుని, పెట్టుబడిదారీ దేశాలు 'పేటెంట్స్' పేరుతో పెద్ద వ్యాపారం చేస్తున్నాయి. ఇప్పటికే వేప, తులసి, పసుపు, బాస్మతి మొ॥ వాటి మీద బహుళ జాతి కంపెనీలు 'పేటెంట్స్' హక్కులు పొందాయి. వాటి నుంచి బయట పడటానికి ఎంతగా శ్రమించాల్సి వచ్చిందో విజ్ఞులందరికి తెలిసిందే. ఏమైనా 'మనదేశం' ఇటువంటి విపత్కర పరిస్థితుల్లోకి వెళ్ళడానికి ప్రధాన లోపం మన వ్యవస్థలోనే కనిపిస్తుంది. "మానవ విలువల మౌలిక సూత్రాలకే వ్యతిరేకమైన అసంబద్ధ సామాజిక వ్యవస్థ నేపథ్యం, లక్ష్యరహిత, అనైతిక - స్వార్థ - ప్రజా వ్యతిరేక రాజకీయ వ్యవస్థ వర్తమానం భారతజాతి పురోగమనానికి అడ్డంకిగా ఉన్నాయి. (పుట VI)

నేడు అనేక రోగాలకి వైద్యం కోసం ఎంతో డబ్బు ఖర్చు చేస్తున్నారు. అల్లోపతి వైద్యం అంతటా ప్రచారంలో ఉంది. ఈ వైద్యం పెద్ద వ్యాపారమైపోయింది. పెరటిచెట్టు వైద్యానికి పనికి రాదన్నట్లు మన వైద్య విధానాలు కొరగానివిగా చూస్తున్నారు. మన వైద్యంలో తక్కువ ఖర్చుతో, ఇతర ప్రమాదాలు లేకుండా హాయిగా రోగాలు రాకుండా, వచ్చినా తగ్గిచ్చుకోవటానికి అవకాశం ఉంది. గిరిజన వైద్యంలో చాలా రోగాలకు మందులున్నాయి. మనుషులు, పశువులు, పక్షులు మొ॥ అందరికీ, అన్నింటికీ మందులున్నాయి. ఏయే రోగాలకు ఎటువంటి విధానాలు వీరు అనుసరిస్తున్నారు అనేది స్థూలంగా కొన్ని వివరిస్తాను.

మనిషి జీవన విధానం.... అంటే భౌగోళిక వాతావరణం, తినే తిండి, నివసించే పరిసరాలు, చేసే పని, అలవాట్లు, ఆలోచనలు మనిషి ఆరోగ్యం మీద ప్రభావం చూపుతాయనేది తెలిసిందే. గిరిజనులు అడవుల్లో, కొండ, కోనల్లో ఉంటుంటారు. చెట్లు, చేమలు, ఆకులు, అలమలు, విషకీటకాలు, క్రూరమృగాలు, జలావాసాలు... ఇట్లా అంతా సహజంగా ఉండే ప్రకృతి బడిలో పెరుగుతుండటం వలన, ప్రతిదీ నేర్చుకోవాల్సిన అవసరం వీరికి ఏర్పడుతుంది. అంటే బ్రతుకే పోరాటం. ఈ పోరాటంలో గుంపులుగా నివసించడం తప్పనిసరి. గుంపు నేర్చుకున్న జ్ఞానం అందరిదీ అవుతుంది. అలాగే వ్యక్తిగత అనుభవాల నుండి పొందిన జ్ఞానం కూడా క్రమంగా అందరిదీ అవుతుంది. కాలక్రమంలో గిరిజనుల్లో వైద్యులు ప్రత్యేకంగా రూపొందటం కనిపిస్తుంది. ఏమైనా జ్వరం, ఒళ్ళునొప్పులు, చర్మరోగాలు- చిడుములు, దద్దుర్లు, తలపుండ్లు, పేను కొరుకుడు, గోకుడు, దెబ్బలు, పుండ్లు, అరికాళ్ళ మంటలు, తిమ్మిర్లు, మచ్చలు, మొలలు, మొటిమలు, ప్రసవం, బాలచిన్నెలు, మూర్ఛ, పక్షవాతం, జీర్ణకోశానికి సంబంధించిన రోగాలు, మూత్ర సంబంధమైన వ్యాధులు, స్త్రీల వ్యాధులు, తలనొప్పులు, కామెర్లు, గుండెదడ, గుండెనొప్పి, మధుమేహం, జలుబు, దగ్గు, ఆయాసం, గురక, ఉబ్బసం, కంటి పొరలు, రేచీకటి, ఎముకలు అతకడానికి, ఉన్మాదం తగ్గటానికి, రక్తపుష్టికి, జ్ఞాపక శక్తికి, లైంగిక సమస్యలకి, గర్భ సంబంధమైన పలు విషయాలకి, విషం కక్కించడానికి, పక్షవాతానికి ఇలా ఎన్నో విషయాలకి వీరి దగ్గర మూలికా వైద్య విజ్ఞానం ఉంది.

**గర్భం నిలవడానికి :**

ముట్టు అయిన తర్వాత వరసగా మూడు రోజులు పదిగ్రాముల గచ్చక పాద (సీసల్ పినియా బండుక్) పూల మొగ్గలు ఒక తమలపాకు (పైపర్ బీటల్) లో పెట్టి తినిపించి గర్భం నిలిచేలా చేస్తారు.

**బాలింత రోగాలకు :**

ఇరవై గ్రాముల సన్న బాలింతాకు (మొల్లుగోపెంటా పుల్లా) పదిగ్రాముల వెల్లుల్లి దంచి ఆ ముద్దను రోజుకు రెండు సార్లు వరుసగా మూడు రోజులు పురిటాలి చేత తినిపిస్తారు.

**నొప్పులు తగ్గి సుఖంగా ప్రసవించేలా :**

ఉత్తరేణి (అఖిరాంథస్ ఆస్పరా) వేరు నుండి రసం తీసి పది మిల్లీ లీటర్ల నీటిలో కలిపి తాగించి సుఖ ప్రసవయ్యేలా చేస్తారు. అలాగే ప్రసవానంతరం బలం పుంజుకోవడానికి 'కంగి' గింజలు 'తిరుమాను బంక' సమంగా తీసుకుని నెయ్యిలో దోరగా వేయించి చూర్ణం చేసి తగినంత బెల్లం కలిపి లడ్డులుగా చేసి రోజుకొకటి చొప్పున వారం రోజులు తినిపించి బాలింతరాలు కోల్పోయిన బలాన్ని తిరిగి పొందేలా చేస్తారు.

**పాము కాటు / తేలు కాటు :**

అడవుల్లో ఉండేవారికి పాము, తేలుకాట్లు, విష పురుగులు, కీటకాలు కుట్టడం ఎప్పుడో ఒకప్పుడు జరుగుతూనే ఉంటుంది. ఈ ప్రమాదాల నుంచి రక్షించుకోవడానికి వీరు పలు పద్ధతులు అనుసరిస్తారు. కొన్ని చూద్దాం.

పాడపత్రి తీగ (జిమ్నియా సిల్వెస్టర్) ఆకులు, మిరియాలు కలిపి నూరి పాము కరిచిన చోట పట్టు వేస్తారు. నాగదొండ (కొరొల్లోకార్పస్ ఎపిజియస్) దుంపను అరగదీసి పాముకాటుకు పట్టువేసి విషం దిగేలా చేస్తారు.

**తేలు కాటు :**

చందనం, అడవిబెండ, ఇండుప, గింజలు, చింత పిక్కలను గాని అరగదీసి పూస్తారు. విత్తనాన్ని తేలు కుట్టిన చోట అదిమి పెడతారు. అలాగే రేగుచెట్టు ఆకులు నూరి కట్టుకడతారు. అలాగే తుమ్మి, తంగేడు, సోమిచెట్టు మొ॥ వాటి ఆకుల రసాన్ని వాడతారు.

**ముళ్ళు తీయడం :**

కాలికి గుచ్చుకునే ముళ్ళని తుమ్మ ఆకు నూరి కట్టుకట్టి బయటకు వచ్చేలా చేస్తారు. గోదెబుడ్లు ఆకు, కొద్దిగ బియ్యం, నమిలించి ముల్లు బయటకు వచ్చేలా చేస్తారు.

**వొంటికి నీరు :**

నీరు పట్టిన శరీరానికి గిరిటికూర ఆకు కూడ వండించి అన్నంతో పాటు తినిపించి అయిదు రోజుల్లో తగ్గిస్తారు.

**కడుపునొప్పి :**

తునికి ఆకు నమిలించి ఆ రసాన్ని మింగించి కడుపునొప్పి తగ్గిస్తారు.

పిల్లి, కుక్క, ఎలుక, కోతి మొ॥ కరిస్తే గరిక గడ్డి నూరి పట్టువేసి కట్టుకట్టి విషాన్ని హరించేలా చేస్తారు.

అలాగే పచ్చకామెర్లకు, చర్మరోగాలకు, కఫం, దగ్గు, ఉబ్బసం, ఆయాసం, గుండెనొప్పులు మొ॥ అనేక రోగాలకు వీరి వైద్యం ప్రసిద్ధి చెందింది.

అయితే ప్రచారం లేకపోవడం వలన వీరి వైద్యం ప్రాచుర్యంలోకి రావటం లేదు. వీరు అనుసరిస్తున్న విధానాలను దొంగతనంగా నేర్చుకుని, తెలుసుకుని నాగరిక ప్రపంచం మందులు రూపొందించి వ్యాపారం చేస్తుంది. ఎన్నోసార్లు వీరి వైద్యం నమ్మదగినదిగా ఉండటం రుజువైంది. కొన్నిసార్లు నాగరిక ప్రపంచంలో కొన్ని రోగాలకు, మందులు కనిపెట్టక ముందే, గిరిజనులు దిగ్విజయంగా ఆరోగాలను తరిమికొట్టిన వైనం కనిపిస్తుంది. గిరిజన వైద్య విధానాల మీద పరిశోధన చేసిన డా. కొప్పుల హేమాద్రి గారు ఇటువంటి ఎన్నో విషయాలను పత్రికా ముఖంగా వెల్లడించారు. ఖమ్మం, తూర్పుగోదావరి ఏజెన్సీ జిల్లాల్లో పని చేయడం వలన వీరి గురించి ప్రత్యక్షంగా చూడటం జరిగింది. నల్లమల చెంచులతో కలిసి ఉండటం వలన కూడా ఈ విషయాలను గ్రహించటానికి అవకాశం ఏర్పడింది.